క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నేతలు

హయత్‌నగర్: మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న అన్నారు. సోమవారం 13వ వార్డులో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. త్వరలో అన్ని కాలనీలకు సీసీ రోడ్లను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ చామ సంపూర్ణారెడ్డి, డీఈఈ అశోక్‌కుమార్, కౌన్సిలర్ నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడాదుస్తుల పంపిణీ



క్రీడాదుస్తులు అందిస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి, చంద్రాయణపల్లి తండాల్లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సమకూర్చిన క్రీడా దుస్తులను స్థానిక నాయకులు పంపిణీ చేశారు. ఆయా పాఠశాలల్లో సోమవారం జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు కౌన్సిలర్లు సుజాత, కృష్ణనాయక్ క్రీడాదుస్తులను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కిశోర్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, శ్రీను, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి: హెచ్‌ఎం



తుర్కయంజాల్: పురపాలక సంఘం పరిధి కొహెడ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సోమవారం పాఠశాలకు క్రీడా సామగ్రిని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు రాజుకు క్రీడా సామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



లచ్చిరెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన నాయకులు

మంచాల: బూత్ లెవల్ నుంచి బీజేపీని బలమైన శక్తిగా మార్చాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోగిరెడ్డిలచ్చిరెడ్డి అన్నారు. సోమవారం మంచాలలోని బీజేపీ కార్యాలయంలో బండలేమూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యర్తలు.. లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో శక్తి కేంద్రం ఇన్‌చార్జి భిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి నర్సింహారెడ్డి, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు జంగయ్యగౌడ్, నాయకులు పాల్గొన్నారు.

ఇంద్రసేనారెడ్డికి సన్మానం



ఇంద్రసేనారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

ఇబ్రహీంపట్నంరూరల్: పంచాయతీ రాజ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన గుర్రం ఇంద్రాసేనారెడ్డిని ఉద్యోగులు సన్మానించారు. సోమవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయంలో శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు పరమేశ్, గోవర్ధన్, యాదగిరిరెడ్డి, ఆనంద్, మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు .

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కడ్తాల్: మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల జాతరకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఈఓ మోహన్‌రావు సమక్షంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సోమవారం ఆవిష్కరించారు. ఫిబ్రవరి1 నుంచి 7వతేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు సుభాష్ చంద్రబోస్

భారతదేశ స్వతంత్ర పోరాట యోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను సోమవారం కల్వకుర్తి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్రపటాలు, విగ్రహాలకు పార్టీలకతీతంగా నాయకులు, అధికారులు, అభిమానులు నివాళులర్పించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఆయన పోరాటాన్ని స్మరించుకున్నారు. యువత ఆయన బాటలో నడవాలన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



కడ్తాల్: సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఏబీవీపీ నాయకులు



ఇబ్రహీంపట్నం: నేతాజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విద్యార్థులు



యాచారం: నేతాజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఏబీవీపీ శ్రేణులు



ఆమనగల్లు: నేతాజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

'డబుల్' ఇళ్లు నిర్మించి ఇవ్వండి

బీజేపీ మండల అధ్యక్షుడు రవీందర్



నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

యాచారం: పేదలందిరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇస్తామని చెప్పి నిర్మించకుండా టీఆర్‌ఎస్ సర్కార్ మాట తప్పిందని బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆరోపించారు. తక్కళ్లపల్లి, తమ్మలోనిగూడ గ్రామాల మధ్యన డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన స్థలాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు కింద మొదట ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోయినట్లు తెలిపారు. యాచారం మండలంలోని 24 గ్రామాల్లో వందలాది మంది పేదలు సొంత గూడు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు నిర్మించి ఇవ్వని పరిస్థితుల్లో అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు పంపిణీ చేసి ఇంటి నిర్మాణాల కోసం రూ.5 లక్షల నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శాంతికుమార్, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీధర్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, ఉపాధ్యక్షుడు పత్తి రాజు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం



కళావేదికను ప్రారంభించిన ఎంపీపీ పద్మారెడ్డి

కల్వకుర్తి అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ వెంకటేశ్వర్లుగౌడ్

మాడ్గుల: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఎంపీపీ గౌరవరం పద్మారెడ్డి కృషి అభినందనీయమని కల్వకుర్తి అభివృద్ధి సాధన కమిటీ చైర్మన్ యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. మండలంలోని అవురుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంపీపీ పద్మారెడ్డి తన తండ్రి గౌరవరం యాదవరెడ్డి స్మారకార్థం నిర్మించిన కళావేదికను సోమవారం ఎంపీపీ, ప్రజాప్రతినిధులు తల్లి సుగుణమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లుగౌడ్ పాఠశాల అభివృద్ధికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా కార్యదర్శి పాండుగౌడ్, ఎంపీటీసీ సభ్యులు నారమ్మ, సర్పంచ్‌లు లక్ష్మయ్య, జంగయ్య, ఎంపీడీఓ రాఘవులు, ఎంపీఓ వేజన్న, సింగిల్‌విండో డైరెక్టర్లు వెంకటయ్యగౌడ్, జగన్‌గౌడ్, పూర్వ విద్యార్థి సురేశ్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు రాములు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ప్రగతి నివేదన యాత్ర



నక్కర్తమేడిపల్లిలో పాదయాత్ర చేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

యాచారం: ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధిని ప్రజలకు తెలియపర్చడానికి బీఆర్‌ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి తలపెట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర సోమవారం రెండోరోజు నక్కర్తమేడిపల్లి, మల్కీజ్‌గూడ గ్రామాల్లో ఉత్సాహంగా సాగింది. పాదయాత్రలో ప్రశాంత్‌కుమార్‌రెడ్డి స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తాడిపర్తిలో రెండు నెలల కింద చెరువులో మునిగి మృతి చెందిన నాలుగు కుటుంబాలకు రూ.25 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. పనక్కర్తమేడిపల్లి సర్పంచ్ చిగురింత శ్రీనువాస్‌రెడ్డి, నక్కర్తమేడిపల్లి, మల్కీజ్‌గూడ ఎంపీటీసీ సభ్యురాళ్లు మొరుగు శివలీల, వరికుప్పల శారద, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్‌గౌడ్, పాశ్చ భాషా, యాచారం పీఏసీఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మార్పణ దినోత్సవం



ఆమనగల్లు: హోమంలో పాల్గొన్న పూజారులు, మహిళలు

మాడ్గుల: మాడ్గుల మండల కేంద్రంలో సోమవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చంద శ్రీనివాస్, నాయకులు చంద జంగయ్య, పోలిశెట్టి సురేశ్, నరేశ్, చెన్నయ్య, ప్రమోద్, హైమావతి, వరలక్ష్మి, సాత్విక్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక కుంకుమార్చన..

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో సోమవారం వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు దినేశ్, శ్రీనయ్య ఆధ్వర్యంలో వాసవీమాతను సుప్రభాతంతో మేలుకొలిపి అనంతరం అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారి ఆత్మార్పణ హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి నర్సింహ, కోశాధికారి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, గోపాల్,శ్యాం, కుమారస్వామి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వాసవీమాత ఆలయంలో..

తలకొండపల్లి: మండల పరిధిలోని వెల్జాల్ శ్రీ వాసవీమాత ఆలయంలో సోమవారం భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కుంకుమార్చన, అభిషేకం, అధ్యయన, ఆరాధన పారాయణ ఉత్సవాలును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ రవికుమార్, రాజు, గోపాల కృష్ణ, శ్రీనివాసులు, నరేందర్, అంజి, గిరి, మనోహర్, రవి, సింహయ్య, భక్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి: చైర్‌పర్సన్



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న అనురాధ

తుర్కయంజాల్: మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల అభివృద్ధికి కృషిచేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ అన్నారు. సోమవారం పురపాలక సంఘం పరిధి కమ్మగూడ 22వ వార్డులో కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్యతో కలిసి ఆమె పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ప్రగతి నగర్, నవభారత్ కాలనీల్లో రూ.12 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, రూ.36 లక్షలతో కృష్ణానీటి పైప్‌లైన్ పనులను ప్రారంభించారు. అదేవిధంగా ఐలయ్య సొంత నిధులు రూ.2 లక్షలతో ఏర్పాటు చేయించిన సీసీ కెమెరాలు, కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకలు.. శ్రీనివాస్ చారి, రాంరెడ్డి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు రండి

తలకొండపల్లి: మండల పరిధిలోని చుక్కాపూర్ చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఈనెల 28 నుంచి 30 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేశ్వరశర్మ, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ యాదయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాసురెడ్డి సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డిని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. కళ్యాణ మహోత్సవానికి హాజరు కావాల్సిందిగా కోరారు. యాదయ్య, డాక్టర్ శ్రీను, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాల్లో బోగస్ పేర్లు

విచారణ జరపాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్‌లోని 383లో పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలలో బోగస్ పేర్లు ఉన్నాయని.. స్థానికేతరుల పేర్లతో పట్టా సర్టిఫికెట్లు తీసుకుని మాజీ సర్పంచ్ అవినీతికి పాల్పడ్డారని గ్రామానికి చెందిన బచ్చిగళ్ల మంగమ్మ సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఇళ్ల స్థలాలు లేక గ్రామంలోని నిరుపేదలు ఇబ్బందులు పడుతుంటే స్థానిక నాయకులు బినామీ పేర్లతో ఉన్న పట్టాలను అమ్ముకుంటున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపించి బోగస్ సర్టిఫికెట్లను రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని ఆమె కోరారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

హయత్‌నగర్: తమ కాలనీలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీలోని తట్టిఅన్నారం జీవీఆర్ కాలనీవాసులు సోమవారం జలమండలి (హెచ్‌ఎండబ్ల్యూఎస్) అధికారి భగవంతరావుకు వినతిపత్రం సమర్పించారు. కాలనీలో పూర్తిస్థాయిలో మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తిచేయాలని, మంచినీటి సరఫరాను పెంచాలని కాలనీవాసులు ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు దేవినేని రామ్మోహన్, వేణు పాల్గొన్నారు.

పాల ధర పెంచండి

మదర్ డెయిరీ చైర్మన్‌కు రైతుల వినతి

యాచారం: పాల ధర పెంచి ఆదుకోవాలని మదర్ డెయిరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డిని కలిసి రైతులు విజ్ఞప్తి చేశారు. మాల్ కేంద్రం రైతులు మహేందర్‌రెడ్డి, జంగయ్య యాదవ్, నర్సిరెడ్డి, సంపత్‌రెడ్డి, శివరాంరెడినగరంలో సోమవారం మదర్ డెయిరీ చైర్మన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. పాల ధర పెంచడంతో పాటు పాడి పశువుల కొనుగోలుకు ఆర్థిక సహాయం చేయాలని కోరారు.త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని చైర్మన్ హామీ ఇచ్చారు.

ఆర్థికసాయం అందజేత

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని సాకిబండతండాకు చెందిన దేవ్లా ఇటీవల మృతిచెందాడు. మృతుడి కుటుంబ సభ్యులను సోమవారం జీఎస్‌ఆర్ యువసేన నాయకుడు సతీష్ పరామర్శించి బీఆర్‌ఎస్ నే గోలి శ్రీనివాస్‌రెడ్డి సమకూర్చిన రూ.3వేలను అందించారు.

భాస్కర్ కుటుంబానికి..

కడ్తాల్: రావిచేడ్ గ్రామానికి చెందిన భాస్కర్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఎంపీటీసీల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్ పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందించారు. నాయకులు పవన్, రవి, సాయికుమార్, యాదగిరి, రాంచంద్రయ్య, చందు, కృష్ణ ఉన్నారు.

ఆడపిల్లలపై వివక్షను రూపుమాపుదాం

ఎంపీపీ నిర్మల



అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎంపీపీ నిర్మల, ఐసీడీఎస్ అధికారులు, బాలికలు

తలకొండపల్లి: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఎంపీపీ నిర్మల అన్నారు. ప్రతీ బాలిక ఉన్నత చదువులు చదివి ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. సోమవారం మండల కేంద్రంలో స్త్రీ శిశుసంక్షేమ శాఖ సీడీపీఓ సక్కుబాయి ఆధ్వర్యంలో జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ హాజరయ్యారు. అనంతరం ఆడపిల్లలపై వివక్ష చూపరాదని, ఏలాంటి ఆంక్షలు విధించరాదని, బాల్యవివాహాలను రూపుమాపాలని తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ మండల కేంద్రంలో ర్యాలీ తీశారు. ఈ ర్యాలీ ప్రాథమిక పాఠశాల నుంచి బస్టాండ్ మీదుగా మండల ప్రజాపరిషత్ కార్యాలయం వరకు కొనసాగింది. సర్పంచ్ లలిత, ఎంపీటీసీ హేమరాజు, డాక్టర్ కల్పన, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కవిత, మమత, హెచ్‌ఎం శశికళ, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని కాపాడండి

మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ వినతి



కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి గ్రామంలో వీఎస్‌సిటీ వెంచర్‌లో ప్రభుత్వానికి అప్పగించిన భూమిని కాపాడాలని కౌన్సిలర్ సుజాత, విఠాయిపల్లి గ్రామ యువజన సంఘాల నాయకులు కోరారు. ఆమనగల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌ను కలిసి ఈమేరకు వారు వినతిపత్రం అందజేశారు. వీఎస్‌సిటీ వెంచర్ నిర్వాహకులు వెంచర్ చేసిన సమయంలో మున్సిపాలిటీకి పార్కు స్థలం అప్పగించారని ఇప్పుడు అదే స్థలాన్ని చదునుచేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పార్కు కోసం కేటాయించిన స్థలాన్ని కాపాడాలని.. స్థలం ఆక్రమించేందుకు ప్రయత్నించేవారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. యువజన సంఘాల నాయకులు.. సబావత్ రాములు, శ్రీధర్‌నాయక్, శంకర్, రాములు, రమేశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలను విజయవంతం చేయండి



బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు

మంచాల: వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు ఆరుట్ల సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఆరుట్ల రామాలయంలో బ్రహ్మోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులతో ఆవిష్కరించారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్, రమేష్, పంచాయతీ కార్యదర్శి వెంకటేశం , వార్డుసభ్యులు శివకుమార్, మోహన్‌రెడ్డి, సద్దాం హుస్సేన్, మల్లేష్, పీఏసీఎస్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జానీపాష, నాయకులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం సీతారాంనగర్ తాండాకు చెందిన పరమేశ్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నుంచి రూ.34 వేలు మంజూరయ్యాయి. సంబంధిత చెక్కును సోమవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి.. పరమేశ్‌కు అందించారు. అలాగే ఆమనగల్లు పట్టణానికి చెందిన మమతకు రూ.38 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సోమవారం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ బాధితురాలికి అందించారు.

మైసయ్యకు రూ.24వేలు..

తలకొండపల్లి: మండల పరిధిలోని మాదాయిపల్లికి చెందిన మైసయ్యకు ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో రూ.24,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరైంది. సోమవారం మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ బాధిత కుటుంబ సభ్యులకు వెల్జాల్‌లో చెక్కు అందజేశారు. వారిని పరామర్శించారు.

కొనసాగుతున్న కంటివెలుగు



ఆమనగల్లు: కంటి పరీక్ష చేయించుకుంటున్న వైస్ ఎంపీపీ అనంతరెడ్డి

తలకొండపల్లి: మండల కేంద్రంతో పాటు, చంద్రధనలో కంటి వెలుగు శిబిరాల్లో సోమవారం వైద్యులు 248 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపాలున్నవారికి కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నట్లు, కంటి తీవ్రత ఎక్కువగా ఉన్నవారిని గుర్తించి మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కంటి ఆస్పత్రికి తరలిస్తున్నట్లు డాక్టర్లు సైదమ్మ, కల్పన, శ్వేత, రామకృష్ణ తెలిపారు.హెచ్‌ఏ మల్లయ్య, రామచంద్రయ్య, మాధవి, స్వాతి, ఏఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాచారం, చింతుల్ల గ్రామాల్లో..

యాచారం: కంటి వెలుగు పథకానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తుందని యాచారం పీహెచ్‌సీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ తెలిపారు. యాచారం, చింతుల్ల గ్రామాల్లోని కంటి వెలుగు కేంద్రాల్లో సోమవారం 250 మంది పరీక్షలు చేయించుకున్నట్లు తెలిపారు. అందులో 70 మందికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు.

155 మందికి పరీక్షలు..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు జక్కు అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహారెడ్డి ప్రారంభించారు. శిబిరంలో డా.పరిక్షిత్ ఆధ్వర్యంలో 155 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది తిరుపతిరెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

దళిత టీచర్‌పై దాడి అమానుషం

ఇబ్రహీంపట్నంలో ప్రజాసంఘాల మానవహారం



మానవహారంతో నిరసన తెలుపుతున్న నేతలు

ఇబ్రహీంపట్నం రూరల్: దళిత టీచర్‌పై ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ నాయకుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రజాసంఘాల భావ ప్రకటనా స్వేచ్ఛ జేఏసీ నేతలు తెలిపారు. సోమవారం ఇబ్రహీంపట్నం అంబేడ్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు సామేల్, వృత్తిసంఘాల కన్వీనర్ యాదయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.. దళిత టీచర్ అయినటువంటి మల్లికార్జునపై దాడిని ఖండిస్తున్నామన్నారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ నాయకులు.. అమాయకులపై దాడులుమానుకోవాలని హెచ్చరించారు. లేకుంటే ఆందోళన చేస్తామన్నారు.రాజ్యాంగాన్ని కాపాడటానికి ప్రజాసంఘాలు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ జేఏసీ ప్రజా సంఘాల నాయకులు జగన్, సీహెచ్.జగన్, బుగ్గాములు, ఆద్వా నాయకులు పాల్గొన్నారు.

రేపటి నుంచి బ్రహ్మోత్సవాలు

కడ్తాల్: కడ్తాల్ మండలం మఖ్తామాధారం గ్రామంలో కొలువైయున్న శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాలకు హైదరాబాద్‌తో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున్న భక్తులు తరలివస్తుంటారు. హైదరాబాద్ నుంచి వచ్చే భక్తులు శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారి గుండా కడ్తాల్ చేరుకోవాలి. అక్కడి నుండి షాద్‌నగర్ వెళ్లే రహదారిపై కడ్తాల్ నుండి 7కిలో మీటర్ల దూరంలో మఖ్తామాధారం వేణుగోపాల స్వామి ఆలయం ఉంటుంది. హైదరాబాద్ శ్రీశైలం రూట్లో ప్రతి 5 నిమిషాలకు బస్సు సౌకర్యం ఉంటుందని నిర్వాహకులు తెలపారు. విజయవంతం చేయాలన్నారు.